:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: **(27.08.2020)**

**01.** పల్లవి : జయ రఘూత్తమ ప్రభో జగన్మోహనా !
భయ నివారణ హరే జానకీ పతే !! !! జయ రఘూత్తమ !!

**02.** చరణం :
అరి భయంకరా ప్రభో అయోధ్యాపతే - పరమపూరుషా హరే పాపమోచన !
అమర సంస్తుత ప్రభో ఆశ్రితావన - సమర దుర్జయ హరే సాధుపోషణ !
మనుకులోత్తమ ప్రభో మధుర భాషణ - దనుజ మర్దన హరే ధర్మపాలన !!
!! జయ రఘూత్తమ !!

**03.** చరణం :
సరసిజేక్షణా ప్రభో సామసన్నుత - గరుడవాహన హరే గాన మోహితా !
ఆదికేశవా ప్రభో ఆర్షపావన - వేద భూషణ హరే వేద రక్షక !
ఖర విదూరణా ప్రభో కర్మమోచన - వేద సన్నుత హరే విబుధ బాంధవ !!
!! జయ రఘూత్తమ !!

**04.** చరణం :
భువన పాలకా ప్రభో భూసురప్రియ - సహజ సుందరా హరే సవన రక్షక !
ప్రణవ తోషితా ప్రభో పరమ పావన - వేంకటేశ్వరా హరే వినత రక్షక !
సుజన జీవనా ప్రభో సుగుణ భూషణ - అజసు సేవితా హరే అవనిజాపతే !!
!! జయ రఘూత్తమ !!

**05.** చరణం :
సత్య శోభిత ప్రభో శాపమోచన - నిత్య నిర్మల హరే నీల మోహనా !
నత విభీషణా ప్రభో నాదవిహారా - హతదశానన హరే హర సువందిత !
పంకజనాభా ప్రభో పార్వతీనుతా - వేంకటరమణా హరే సంకట హరణా !!
!! జయ రఘూత్తమ !!

**06.** !! శ్రీరామ జయ రామ జయ జయ రామ !!
!! శ్రీరామ జయ రామ జయ జయ రామ !!

- - -

:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమం ముగింపులో ... :: (27.08.2020)

**01.** పల్లవి : శ్రీ హనుమ జయ హనుమ శ్రీ హనుమ జయ హనుమ ! !! శ్రీ హనుమ !!

**02.** చరణం :

అంజన తనయ జయ హనుమ - జానకి మోదక జయ హనుమ !

అంగద సన్నుత జయ హనుమ - శ్రీరామ దూత జయ హనుమ !! !! శ్రీ హనుమ !!

**03.** చరణం :

ఆరోగ్య రక్షక జయ హనుమ - రావణ దర్పఘ్న జయ హనుమ !

లక్ష్మణ ప్రాణద జయ హనుమ - సింహిక ఘాతుక జయ హనుమ !! !! శ్రీ హనుమ !!

**04.** చరణం :

ఉత్సాహ వర్ధక జయ హనుమ - జలధి లంఘన జయ హనుమ !

ఏకాంగ వీరా జయ హనుమ - లంకిణీ శిక్షక జయ హనుమ !! !! శ్రీ హనుమ !!

**05.** చరణం :

సుగ్రీవ సచివా జయ హనుమ - సుందర మూర్తి జయ హనుమ !

అజ్ఞాన హరణ జయ హనుమ - పావన చరిత జయ హనుమ !! !! శ్రీ హనుమ !!

**06.** చరణం :

పంచ దివ్యముఖ జయ హనుమ - జ్ఞాన గుణాంబుధి జయ హనుమ !

విజ్ఞాన దాయక జయ హనుమ - సంగీత లోలా జయ హనుమ !! !! శ్రీ హనుమ !!

- - -